"మధురమైన పిల్లలూ - ఈ విశ్వమంతా ఈశ్వరీయ ఫ్యామిలీ,
అందుకే నీవే తల్లివి-తండ్రివి, మేము నీ పిల్లలము అని పాడుతారు,
మీరు ఇప్పుడు ప్రాక్టికల్‌గా గాడ్లీ ఫ్యామిలీకి చెందినవారిగా అయ్యారు"

ప్రశ్న:- తండ్రి నుండి 21 జన్మల పూర్తి వారసత్వాన్ని తీసుకునేందుకు సహజ విధి ఏమిటి?

జవాబు:- సంగమములో శివబాబాను మీ వారసునిగా చేసుకోండి. తనువు-మనసు-ధనములతో బలిహారమైనట్లయితే, 21 జన్మల కోసం పూర్తి వారసత్వము ప్రాప్తిస్తుంది. బాబా అంటారు - సంగమములో ఏ పిల్లలైతే తమ పాతదంతా ఇన్యూర్ (బీమా) చేసుకుంటారో, వారికి నేను రిటర్నులో 21 జన్మల వరకు ఇస్తాను.

పాట:- నయనహీనులకు మార్గాన్ని చూపించండి...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఆత్మను మరియు శరీరాన్ని, రెండింటినీ పావనముగా తయారుచేసుకునేందుకు దేహ సహితముగా మీ వద్ద ఏదైతే ఉందో, దానిని తండ్రికి అర్పణ చేసి వారి శ్రీమతాన్ని అనుసరించాలి.
2. మాత-పితల యొక్క సింహాసనాధికారులుగా అయ్యేందుకు స్వయాన్ని యోగ్యులుగా తయారుచేసుకోవాలి. యోగ్యులుగా తయారయ్యేందుకు ముఖ్యముగా పవిత్రతను ధారణ చేయాలి.

వరదానము:- సంగమయుగములో అతీంద్రియ సుఖాన్ని అనుభవం చేసే
డబుల్ ప్రాప్తి యొక్క అధికారీ భవ

ఏ పిల్లలైతే సంగమయుగములో అతీంద్రియ సుఖాన్ని అనుభవం చేస్తారో, వారికి సదా శాంతి మరియు సంతోషపు డబుల్ ప్రాప్తి యొక్క నషా ఉంటుంది, ఎందుకంటే అతీంద్రియ సుఖములో ఈ రెండు ప్రాప్తులు ఇమిడి ఉన్నాయి. ఇప్పుడు పిల్లలైన మీకు బాబా మరియు వారసత్వము యొక్క ప్రాప్తి ఏదైతే లభిస్తుందో, అది మొత్తము కల్పమంతటిలో ఇంకెప్పుడూ లభించదు. ఈ సమయపు ప్రాప్తి అయిన అతీంద్రియ సుఖము మరియు జ్ఞానము ఇంకెప్పుడూ లభించవు. అందుకే ఈ డబుల్ ప్రాప్తి యొక్క అధికారులుగా అవ్వండి.

స్లోగన్:- ఇతరుల సంస్కారాలను తెలుసుకుంటూ
వారితో కలిసి నడుచుకోవడమే ఉన్నతికి సాధనము.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా తయారుచేసుకోండి, సహనశీలురుగా అవ్వండి</u>

ఎవరైతే సరళచిత్తులుగా ఉంటారో, వారే సదా హర్షితముగా ఉంటారు. హర్షితచిత్తులుగా ఉంటే అందరినీ ఆకర్షిస్తారు. హర్షితము అంటేనే అర్థం అతీంద్రియ సుఖములో ఊగటము. జ్ఞానాన్ని స్మరణ చేస్తూ, అవ్యక్త స్థితిని అనుభవము చేస్తూ అతీంద్రియ సుఖములో ఊగటము, దీనినే హర్షితము అని అంటారు. దీని కొరకు సాక్షీతనపు సీట్‌పై సెట్ అయ్యి మాయ మరియు ప్రకృతి యొక్క తోలుబొమ్మలాటను మనోరంజనము రూపములో చూడండి.

09-06-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రితో పాటు ఎగిరేందుకు పూర్తిగా పవిత్రముగా అవ్వండి, సంపూర్ణముగా సరెండర్ అవ్వండి, ఈ దేహము కూడా నాది కాదు - పూర్తిగా అశరీరులుగా అవ్వండి"

ప్రశ్న:- ఉన్నతమైన గమ్యానికి చేరుకునేందుకు ఏ భయము తొలగిపోవాలి?

జవాబు:- కొంతమంది పిల్లలు మాయా తుఫానులకు చాలా భయపడుతారు. బాబా, ఈ తుఫానులు చాలా సతాయిస్తున్నాయి, వీటిని ఆపు చేయండి అని అంటారు. బాబా అంటారు - పిల్లలూ, ఇది బాక్సింగ్. ఆ బాక్సింగ్ లో కూడా ఒక వైపు నుండే దాడి జరుగుతూ ఉండదు కదా. ఒకవేళ ఒకరు 10 దెబ్బలు వేస్తే, రెండవవారు తప్పకుండా 5 వేస్తారు, అందుకే మీరు భయపడకూడదు. మహావీరులుగా అయి విజయులుగా అవ్వాలి, అప్పుడు ఉన్నతమైన గమ్యానికి చేరుకోగలరు.

పాట:- ప్రతిజ్ఞ చేసి మీ ద్వారము వద్దకు వచ్చాము...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఇప్పుడు జ్ఞానయుక్త ఆత్మలుగా అవ్వాలి, కేవలం జ్ఞానాన్ని వింటూ, వినిపించేవారిగా కాదు. స్మృతి చేసే శ్రమను కూడా చేయాలి. అశరీరులుగా అయి, అశరీరి తండ్రిని స్మృతి చేయాలి.
2. తండ్రికి చెందినవారిగా అయి వేరే విషయాలన్నింటి నుండి మమకారాన్ని తొలగించాలి. ఈ దేహము కూడా నాది కాదు. పూర్తి దేహీ-అభిమానులుగా అయి పూర్తిగా సరెండర్ అవ్వాలి.

వరదానము:- మాస్టర్ ఆల్మైటీ అథారిటీ యొక్క సీటుపై సెట్ అయి ఉండే సహజ మరియు సదాకాలిక కర్మయోగీ భవ

ఏ విధముగా ఏదైనా మెషినరీని సెట్ చేసినప్పుడు దానిని ఒక్కసారి సెట్ చేసినట్లయితే ఇక అది దానంతట అదే నడుస్తూ ఉంటుందో, అదే విధముగా మాస్టర్ ఆల్మైటీ అథారిటీ యొక్క స్థితిలో స్వయాన్ని ఒక్కసారి సెట్ చేసుకున్నట్లయితే ఇంకెప్పుడూ బలహీనపు మాటలు వెలువడవు. ప్రతి సంకల్పము, మాట మరియు కర్మ అదే సెట్టింగ్ అనుసారముగా వాటంతట అవే నడుస్తూ ఉంటాయి. ఇదే సెట్టింగ్ సహజముగా మరియు సదాకాలికముగా కర్మయోగులుగా మరియు నిరంతర నిర్వికల్ప సమాధిలో ఉండే సహజయోగులుగా చేస్తుంది.

స్లోగన్:- నేను అని అనేందుకు బదులుగా బాబా, బాబా అని అనడము - ఇదే స్మృతికి నిదర్శనము.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా తయారుచేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

ఎవరైతే సహనశీలురుగా ఉంటారో, వారే డ్రామా యొక్క డాలుపై నిలవగలరు మరియు హర్షితముగా ఉండగలరు. సహనశీలత లేకపోతే డ్రామా యొక్క డాలును పట్టుకోవడము కూడా కష్టమవుతుంది. ఈ సమయములో ఏ కర్మలైతే చేస్తారో, అందులో చేసేవారు మరియు చేయించేవారి యొక్క స్మృతి సదా ఉండాలి. చేయించేవారు తండ్రి, చేసేవారు నిమిత్తము, ఒకవేళ దీనిని స్మృతిలో ఉంచుకుని కర్మలు చేసినట్లయితే సాక్షీగా ఉంటూ పాత్రను అభినయిస్తున్నారు అన్నట్లు అనుభవమవుతుంది.

10-06-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - శివబాబా మరియు బ్రహ్మాబాబా, ఇరువురి మతము ప్రసిద్ధమైనది, మీరు ఇరువురి మతముపై నడుస్తూ మీ కళ్యాణము చేసుకోవాలి"

ప్రశ్న:- నంబరు వన్ ట్రస్టీ ఎవరు మరియు ఎలా?

జవాబు:- శివబాబా నంబరు వన్ ట్రస్టీ, వారికి అసలు ఆసక్తి ఉండదు. భక్తి మార్గములో కూడా మీరు వారి పేరు మీద ఏదైతే దాన-పుణ్యాలు మొదలైనవి చేస్తారో, అదంతా ఇన్సూర్ (బీమా) అయిపోతుంది, దాని ఫలము మరుసటి జన్మలో లభిస్తుంది. ఇప్పుడు కూడా తండ్రి పేరు మీద మీదంతా ఏదైతే ఇన్సూర్ చేస్తారో, దానికి తండ్రి పూర్తి రిటర్న్ ఇస్తారు, ఎందుకంటే బాబా అంటారు - నేను స్వయమైతే సుఖము అనుభవించను, ఇక నేను మీది తీసుకుని ఏమి చేసుకుంటాను.

పాట:- ప్రతిజ్ఞ చేసి మీ ద్వారము వద్దకు వచ్చాము...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ డ్రామాలోని ప్రతి దృశ్యాన్ని సాక్షీగా చూడాలి ఎందుకంటే ఇది తయారై, తయారుచేయబడిన, తయారవుతూ ఉన్న డ్రామా. ఎప్పుడూ ఏ విషయములోనూ సంశయము కలగకూడదు.
2. తండ్రి ఇన్సూరెన్స్ మ్యాగ్నెట్ కావున తనువు-మనసు-ధనములను తండ్రి సేవలో సఫలం చేసుకుని తమ భవిష్యత్తును తయారుచేసుకోవాలి. తండ్రితో పూర్తి కనెక్షన్‌ను పెట్టుకోవాలి. వారికి పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి.

వరదానము:- మరజీవా స్థితి ద్వారా ధైర్యము మరియు ఉల్లాసముల అవినాశీ స్టాంపును వేసే ప్రాప్తి సంపన్న భవ

ఎవరైతే ప్రాప్తులతో సంపన్నముగా ఉంటారో, వారి ప్రతి నడవడిక, నయనాలు మరియు హావభావాల ద్వారా ఉల్లాస-ఉత్సాహాలు కనిపిస్తాయి. కానీ ధైర్యము మరియు ఉల్లాసము యొక్క అవినాశీ స్టాంపును వేసేందుకు మీ గతం యొక్క లేక ఈశ్వరీయ మర్యాదలకు విరుద్ధమైన సంస్కారాలు, స్వభావాలు, సంకల్పాలు మరియు కర్మలు ఏవైతే ఉంటాయో, వాటి నుండి మరజీవాగా అవ్వండి. ప్రతిజ్ఞ రూపీ స్విచ్‌ను సెట్ చేసుకుని ప్రాక్టికల్‌గా ప్రతిజ్ఞ అనుసారముగా నడుస్తూ ఉండండి. ధైర్యముతో పాటుగా ఉల్లాసము కూడా ఉన్నట్లయితే ప్రాప్తి యొక్క మెరుపు దూరము నుండే కనిపిస్తుంది.

స్లోగన్:- మేళాలో మరియు గందరగోళములో డబుల్ లైట్‌గా ఉండేవారే ధారణామూర్తులు.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా తయారుచేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

మీ ప్రతి సంకల్పములో, ప్రతి మాటలో విశేషత ఉండాలి. సదా సరళ స్వభావము, సరళమైన మాటలు, సరళతా సంపన్నమైన కర్మలు ఉండాలి, ఇటువంటి సరళ స్వరూపులుగా ఉండండి. సదా ఒక్కరి మతముపై, ఒక్కరితో సర్వ సంబంధాలు, ఒక్కరి నుండి సర్వ ప్రాప్తులు, ఇలా ఒక్కరి ద్వారా సదా ఏకరసముగా ఉండే సహజ అభ్యాసులుగా అవ్వండి. సదా సంతోషముగా ఉండండి, సంతోషమనే ఖజానాను పంచండి. సంతోషమనే అలను అందరిలోనూ వ్యాపింపజేయండి, ఇదే సత్యమైన సేవ.

"మధురమైన పిల్లలూ - పూర్తి వారసత్వాన్ని తీసుకునేందుకు ఒక్క తండ్రి పట్ల పూర్తి ప్రీతిని పెట్టుకోండి, మీకు ఏ దేహధారి పట్ల ప్రీతి ఉండకూడదు"

ప్రశ్న:- ఎవరైతే మన దైవీ సాంప్రదాయానికి చెందినవారు ఉంటారో, వారి ఎదురుగా ఏ మాటలు ప్రతిధ్వనిస్తూ ఉంటాయి?

జవాబు:- తండ్రిని స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశనమవుతాయని మరియు దేవీ-దేవతా ధర్మ స్థాపన జరుగుతుందని మీరు వారికి తెలియజేసినప్పుడు, ఆ మాటలు వారి ఎదురుగా ప్రతిధ్వనిస్తూ ఉంటాయి. మేము దేవతలుగా అవ్వాలి, అందుకే మా ఆహార-పానీయాలు శుద్ధముగా ఉండాలి అని వారి బుద్ధిలోకి వస్తుంది.

పాట:- భోళానాథుని కన్నా అతీతమైనవారు లేరు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. బ్రాహ్మణుల నుండి దేవతలుగా అయ్యేందుకు, ఛీ-ఛీ అలవాట్లు ఏవైతే ఉన్నాయో, వాటన్నింటినీ వదిలేయాలి. శూద్రులను బ్రాహ్మణ ధర్మములోకి కన్వర్ట్ చేసి దేవతలుగా చేసేందుకు, ఈశ్వరీయ మిషన్ యొక్క కార్యములో సహయోగులుగా అవ్వాలి. మద్యం, సిగరెట్ లేదా అశుద్ధమైన అలవాట్లు ఏమున్నా సరే, వాటిని తొలగించి వేయాలి.
2. ఈ వినాశకాల సమయములో ఒక్క తండ్రి పట్ల సత్యమైన ప్రీతిని పెట్టుకోవాలి. పాత ఇల్లు పడిపోనున్నది కనుక దీని నుండి మనసును తొలగించి కొత్తదానితో జోడించాలి.

వరదానము:- శ్రేష్ఠ కర్మల ద్వారా స్మరణయోగ్యులుగా అయ్యే యోగయుక్త, యుక్తియుక్త భవ

మీ ఒక్కొక్క కర్మ ఎంత శ్రేష్ఠముగా ఉంటుందో, అంతగానే మీరు శ్రేష్ఠ ఆత్మలలో స్మరింపబడతారు. భక్తిలో నామ స్మరణ చేస్తారు, కానీ ఇక్కడ శ్రేష్ఠ ఆత్మలు ఎవరైతే ఉన్నారో, వారి గుణాలను మరియు కర్మలను ఉదాహరణగా చేసుకునేందుకు స్మరిస్తారు. కావున మీరు శ్రేష్ఠ కర్మల ఆధారముగా స్మరణయోగ్యులుగా అవుతూ ఉంటారు. దీని కొరకు యోగయుక్తులుగా అవ్వండి. యోగయుక్తులుగా అవ్వడము ద్వారా ప్రతి సంకల్పము, మాట మరియు కర్మ యుక్తియుక్తముగా తప్పకుండా ఉంటాయి, వారి ద్వారా అయుక్తమైన కర్మలు మరియు సంకల్పాలు జరగనే జరగవు. ఈ కనెక్షన్ కూడా ఉంది.

స్లోగన్:- నిమిత్తము మరియు నిర్మానచిత్తము - ఇవే సత్యమైన సేవాధారుల లక్షణాలు.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా తయారుచేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

సరళచిత్తమైన నేచర్ ఉన్నట్లయితే హర్షితముగా ఉండటముతోపాటుగా నయనాల ద్వారా, ముఖము ద్వారా మరియు నడవడిక ద్వారా మధురత ప్రత్యక్ష రూపములో కనిపిస్తుంది. ఎప్పుడూ నోటి నుండి కఠినమైన మాటలు వెలువడవు. వారి మనసు, బుద్ధి, మాటలు అన్నీ సమానముగా ఉంటాయి. మనసులో ఒకటి, మాటలలో మరొకటి ఉంటే - అది సరళతకు గుర్తు కాదు. సరళ స్వభావము కలవారు సదా నిర్మానచిత్తులుగా, నిరహంకారిగా, నిస్వార్థముగా ఉంటారు.

"మధురమైన తెలివైన పిల్లలూ - సదా గుర్తుంచుకోండి - నేను ఒక అవినాశీ ఆత్మను, నేను ఇప్పుడు తండ్రితోపాటు మొదటి అంతస్థులోకి వెళ్ళాలి"

ప్రశ్న:- ఏ శ్రమను పిల్లలైన మీలోని ప్రతి ఒక్కరూ తప్పకుండా చేయాలి?

జవాబు:- బాబా మీకు ఏదైతే ఇంత జ్ఞానాన్ని ఇస్తున్నారో, దానిని మీ హృదయములో పెట్టుకుంటూ ఉండండి. లోలోపలే దానిని మననము చేస్తూ జీర్ణము చేసుకోండి, తద్వారా శక్తి లభిస్తుంది. ఈ శ్రమను ప్రతి ఒక్కరూ తప్పకుండా చేయాలి. ఎవరైతే ఇటువంటి గుప్తమైన శ్రమను చేస్తారో, వారు సదా హర్షితముగా ఉంటారు. మమ్మల్ని చదివించేవారు ఎవరు, మేము ఎవరి ఎదురుగా కూర్చున్నాము అన్న నషా వారికి ఉంటుంది.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఇప్పటినుండే తండ్రి శ్రీమతాన్ని అనుసరిస్తూ ఎటువంటి శ్రేష్ఠ కర్మలను చేయాలంటే, ఇక తర్వాత ఎప్పుడూ ఆ కర్మలకు పశ్చాత్తాపపడవలసిన అవసరము రాకూడదు అనగా కర్మలకు శిక్షలు అనుభవించాల్సిన అవసరము రాకూడదు.
2. ఏ వినాశీ వస్తువుల యొక్క నషాను పెట్టుకోకూడదు. ఈ దేహము కూడా వినాశీ అయినది, దీని పట్ల కూడా నషా పెట్టుకోకూడదు. తెలివైనవారిగా అవ్వాలి.

వరదానము:- ఈ పాత ప్రపంచాన్ని విదేశముగా భావిస్తూ దీని నుండి ఉపరామముగా ఉండే స్వదేశీ భవ

ఏ విధముగా కొందరు విదేశీ వస్తువులను ఏ మాత్రము స్పర్శించను కూడా స్పర్శించరో, తమ దేశపు వస్తువులనే ఉపయోగించాలి అని భావిస్తారో, అలా మీకు కూడా ఈ పాత ప్రపంచమే విదేశము వంటిది, దీని నుండి ఉపరామముగా ఉండండి అనగా పాత ప్రపంచపు వస్తువులేవైతే ఉన్నాయో, స్వభావ, సంస్కారాలేవైతే ఉన్నాయో, వాటి వైపుకు కొద్దిగా కూడా ఆకర్షితమవ్వకూడదు. స్వదేశీయులుగా అవ్వండి అనగా ఆత్మిక రూపములో మీ ఉన్నతమైన దేశమైన పరంధామ నివాసులుగా మరియు ఈ ఈశ్వరీయ పరివారపు లెక్కలో చూస్తే మధుబన్ దేశపు నివాసులుగా భావిస్తూ ఆ నషాలో ఉండండి.

స్లోగన్:- గొడవలలో చిక్కుకునేందుకు బదులుగా సదా మిలన మేళాలో ఉండండి.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా తయారుచేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

హోలీహంసల విశేషత ఏమిటంటే – సరళ చిత్తము, సరళ వాణి, సరళ వృత్తి, సరళ దృష్టి. బాప్‌దాదాకు స్వచ్ఛమైన మనసు కలవారు అందరికంటే ప్రియము, అందరికంటే సమీపము. స్వచ్ఛమైన మనసు కలవారు సదా బాప్‌దాదా హృదయ సింహాసనాధికారులుగా ఉంటారు, వారి శ్రేష్ఠ సంకల్పాలన్నీ పూర్తి అయిన కారణముగా వృత్తిలో, దృష్టిలో, మాటలలో, సంబంధ–సంపర్కాలలో సరళముగా మరియు స్పష్టముగా, ఒకే సమానముగా కనిపిస్తారు.

"మధురమైన పిల్లలూ - మొత్తము ప్రపంచములో నుండి వికారాల అగ్నిని ఆర్పి వేసి, అందరినీ శీతలముగా తయారుచేయడానికి తండ్రి వచ్చారు, జ్ఞాన వర్షము శీతలముగా చేస్తుంది"

ప్రశ్న:- ఏ అగ్ని మొత్తము ప్రపంచాన్ని కాల్చివేస్తూ ఉంది?

జవాబు:- కామ వికారము యొక్క అగ్ని మొత్తము ప్రపంచాన్ని కాల్చివేస్తూ ఉంది. అందరూ కామాగ్నిలో కాలిపోయి నల్లగా అయిపోయారు. తండ్రి జ్ఞాన వర్షముతో వారిని శీతలముగా చేస్తారు. ఎలాగైతే వర్షము కురవడముతో ధరిత్రి శీతలముగా అవుతుందో, అలా ఈ జ్ఞాన వర్షముతో మీరు 21 జన్మలకు శీతలముగా అయిపోతారు. ఏ రకమైన అగ్ని ఉండదు. తత్వాలు కూడా సతోప్రధానముగా అయిపోతాయి, ఇక ఎవరూ అగ్నిలో కాలిపోరు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఆత్మిక చదువు యొక్క నషాలో ఉండాలి. తండ్రి సమానముగా నిరహంకారులుగా అవ్వాలి. పొజిషన్ మొదలైనవాటి అహంకారము ఉండకూడదు.
2. తమ జోలిని జ్ఞాన రత్నాలతో నింపుకోవాలి. సంపూర్ణ నిర్వికారులుగా అయ్యి దేవతా పదవిని పొందాలి. ఎప్పుడూ కూడా వాడిపోకూడదు.

వరదానము:- స్థూలముగా మరియు సూక్ష్ముగా, ఈ రెండు రకాలుగానూ స్వయాన్ని బిజీగా పెట్టుకునే మాయాజీత్, విజయీ భవ

స్వయాన్ని సేవాధారులుగా భావిస్తూ మీ అభిరుచి మరియు ఉల్లాసముతో సేవలో బిజీగా ఉన్నట్లయితే మాయకు అవకాశము లభించదు. ఎప్పుడైతే సంకల్పాలతో, బుద్ధితో మరియు స్థూల కర్మల నుండి ఫ్రీ గా ఉంటారో, అప్పుడు మాయ అవకాశము తీసుకుంటుంది. కానీ స్థూలముగా మరియు సూక్ష్ముగా, రెండు రకాలుగానూ సంతోషముగా సేవలో బిజీగా ఉన్నట్లయితే సంతోషము కారణముగా మాయ ఎదిరించే సాహసము చెయ్యలేదు, అందుకే స్వయమే టీచరుగా అయ్యి బుద్ధిని బిజీగా ఉంచుకునేందుకు డైలీ ప్రోగ్రామ్‌ను తయారుచేసుకోండి, అప్పుడు మాయాజీతులుగా, విజయులుగా అయిపోతారు.

స్లోగన్:- నిశ్చయము మరియు నషాతో 'బాబా నాతోపాటు ఉన్నారు' అని అనండి, అప్పుడు మాయ సమీపముగా రాలేదు.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా తయారుచేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

బాప్‌దాదా పిల్లలందరి నడవడిక మరియు ముఖములో, మాటలు మరియు కర్మలలో సరళతను మరియు మధురతను చూడాలనుకుంటున్నారు. ఒకవేళ ఆవేశము లేక అలసట కారణముగా ఏ కొంచెమైనా మాటలు మధురముగా లేకపోతే, ముఖము మధురముగా లేకపోతే, సీరియస్‌గా ఉంటే వారిని గుణ సంపన్నులు అని అనరు. ఎటువంటి పరిస్థితులు ఉన్నా కానీ నా గుణము ఏదైతే ఉందో, ఆ గుణము ఇమర్జ్ అవ్వాలి. బాప్‌దాదా ఎలా ఉంటారో, అవే గుణాలు, అదే కర్తవ్యము, అవే మాటలు, అవే సంకల్పాలు అనుభవమవ్వాలి, వీరు వారి లాగానే అనిపిస్తున్నారు అని అందరి నోటి నుండి వెలువడాలి.

14-06-26 ప్రాతఃమురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-24-10-2010 మధువనం

"సమయము యొక్కవేగము అనుసారముగా ఇప్పుడు విశేషముగా స్వభావ-సంస్కారాలను పరివర్తన చేయడములో తీవ్రతను తీసుకురండి, మనసా ద్వారా ఆత్మలకు భిన్న-భిన్న కిరణాలను ఇవ్వండి"

- ఈ రోజు నలువైపులా ఉన్న పరమాత్ముని హృదయ సింహాసనాధికారులను, భృకుటి సింహాసనాధికారులను మరియు విశ్వ రాజ్య సింహాసనాధికారులైన పిల్లలను చూసి హర్షిస్తున్నారు.
- నేను భగవంతుని హృదయ సింహాసనానికి అధికారిని అని అంతటి నషా ఉంటుందా! ఎంతగా నిశ్చయము ఉంటుందో, అంతగానే నషా ఉంటుంది. నిశ్చయానికి సంబంధించిన నషా మీ ముఖము మరియు నడవడిక ద్వారా కనిపిస్తుంది. బాప్‌దాదా కూడా ఇప్పుడు ప్రతి బిడ్డ యొక్క ముఖము మరియు నడవడిక ద్వారా ఆత్మలకు అనుభవం చేయించాలని కోరుకుంటున్నారు.
- దేహ భానములోకి రావటము అనగా మట్టిలో కాలు పెట్టడము. బాప్‌దాదా ఎన్ని రకరకాల ఊయలలను ఇచ్చారు. ఒక్కోసారి శాంతి యొక్క ఊయలలో ఊగండి, ఒక్కోసారి సుఖము యొక్క ఊయలలో ఊగండి, ఒక్కోసారి ప్రేమ యొక్క ఊయలలో ఊగండి. సింహాసనముపై మరియు ఊయలలో, అక్కడే మీ పాదము పెట్టాలి.
- ప్రతిరోజు యొక్క మురళిలో నాలుగు సబ్జెక్టుల హోమ్‌వర్కు ఉంటుంది. మనసాకు సంబంధించి కూడా, వాణికి సంబంధించి కూడా, కర్మల పట్ల అటెన్షన్‌కు సంబంధించిన హోమ్‌వర్కు కూడా మరియు దివ్యత వైపుకు సూచించే హోమ్‌వర్కు కూడా ఉంటుంది. హోమ్‌వర్క్‌లో బిజీగా ఉన్నట్లయితే వ్యర్థ సంకల్పాలు రావడానికి అవకాశము ఉండదు.
- ముమ్ముందు ఎటువంటి పరిస్థితులు వస్తాయంటే, ఇక మీరు సెకండ్‌లో ఫుల్ స్టాప్ పెట్టవలసి ఉంటుంది. సమయము యొక్క వేగము అనుసారముగా ఇప్పుడు పురుషార్థములో సదా తీవ్ర పురుషార్థము యొక్క అవసరముంది.

వరదానము:- సాధారణత ద్వారా మహానతను ప్రసిద్ధము చేసే సింపుల్ మరియు శ్యాంపుల్ భవ

ఏ విధముగా ఏదైనా సింపుల్ వస్తువు స్వచ్ఛముగా ఉన్నట్లయితే అది దాని వైపుకు తప్పకుండా ఆకర్షిస్తుందో, అలాగే మనసా సంకల్పాలలో, సంబంధాలలో, వ్యవహారములో మరియు జీవన విధానములో ఎవరైతే సింపుల్‌గా మరియు స్వచ్ఛముగా ఉంటారో, వారు శ్యాంపుల్‌గా అయి అందరినీ తమవైపుకు స్వతహాగానే ఆకర్షిస్తారు. సింపుల్ అనగా సాధారణము. సాధారణత ద్వారానే మహానత ప్రసిద్ధమవుతుంది. ఎవరైతే సాధారణముగా అనగా సింపుల్‌గా ఉండరో, వారు సమస్యారూపముగా అయిపోతారు.

స్లోగన్:- హృదయపూర్వకముగా 'నా బాబా' అని అన్నట్లయితే మాయ కలిగించిన మూర్ఛ వల్ల మూసుకుపోయిన కళ్ళు తెరుచుకుంటాయి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>సదా హర్షితంగా ఉండేందుకు మీ నేచర్‌ను సరళంగా తయారుచేసుకోండి, సహనశీలురుగా అవ్వండి</u>

ఇప్పుడిప్పుడే శబ్దములోకి రావటము, ఇప్పుడిప్పుడే శబ్దము నుండి అతీతముగా వెళ్ళటము, ఎంతగా ఈ అభ్యాసము సరళము మరియు సహజము అయిపోతుందో, అంతగా సంపూర్ణత సమీపముగా కనిపిస్తుంది. సంపూర్ణ స్టేజ్‌కు గుర్తు – వారి పురుషార్థము సరళముగా ఉంటుంది. స్మృతియాత్ర, సేవ – రెండూ సహజ పురుషార్థములోకి వస్తాయి. ఎప్పుడైతే రెండూ సరళముగా మరియు సహజముగా అనుభవమవుతాయో, అప్పుడు సంపూర్ణత యొక్క అవస్థ ప్రాప్తించబోతుంది అని భావించండి.